


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 10 మే 2025

పేజీలు - 10


# ఆగిన పల్లె పండుగ!



- రూ.52 కోట్లకు పైగా బిల్లుల పెండింగ్
- నిలిచిపోయిన అభివృద్ధి నిర్మాణ పనులు
- నాలుగు నెలలుగా అడుగు ముందుకు పడని వైనం
- నిధుల కోసం ప్రభుత్వానికి జిల్లా అధికారుల నివేదిక
- నేటికీ 70శాతమే పనులు పూర్తి..
- మిగిలిన పనుల పూర్తికి రూ.34 కోట్లు అవసరం



**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలన్న గొప్ప లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ పడకేసింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ పథకం నిధుల కొరతతో అడుగు ముందుకు పడటం లేదు. గ్రామాలలో పెద్దఎత్తున సిమెంట్ రహదారులు, మురుగుకాలువల నిర్మాణాలతో పాటు గోవులను రక్షించే ఆలోచనతో గోశాలల నిర్మాణాలు వంటి పనులు చేపట్టారు. 2024 అక్టోబర్‌లో ప్రారంభించిన ఈ కార్యక్రమం ముందుగా ఈ ఏడాది సంక్రాంతి పండుగనాటికి కచ్చితంగా పనులన్నింటినీ పూర్తిచేయాలని, తద్వారా పల్లె పండుగ పేరుకు సార్థకత చేకూరుతుందని ప్రభుత్వం ప్రారంభించింది. జిల్లా వ్యాప్తంగా రూ.113 కోట్ల విలువైన 1,171 నిర్మాణ పనులు చేపట్టేందుకు నిర్ణయించింది. కానీ నేటికీ 70 శాతం పనులు పూర్తి కాగా, రూ.52 కోట్లకు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉంది. జనవరి నుంచి చెల్లింపులు ఆగిపోయాయి. ...మిగతా 2పేజీలో

# బండి ఆదరవు..!

- నాపరాయి పరిశ్రమ ఆధారంగా బతుకీడిస్తున్న కార్మికులు
- ఎర్రగుంట్ల స్థిరపడిన వలస జీవులు
- కష్టకాలంలో ఆదుకుంటున్న పరిశ్రమ
- ఈ పరిశ్రమకు ప్రభుత్వం నుంచి తగ్గుతున్న ఆదరణ



**ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్:**

ఎర్రగుంట్ల మండలంలో ఉన్న నాపరాయ పరిశ్రమ దేశంలో పెట్టింది పేరు. ఈ పరిశ్రమపై ఆదరపడి బతుకీడుస్తున్న వారు ఎంతోమంది ఉన్నారు. పొరుగు జిల్లాలైన అనంతపురం , కర్నూలు జిల్లాలో కరువు విళయతాండవం చేస్తున్న నేపథ్యంలో పలు కుటుంబాల వారు వలస జీవులుగా మారి ఇక్కడకు వచ్చి స్థిరపడి నాపరాయ పరిశ్రమలో పనిచేస్తూ పిల్లలను ...మిగతా 2పేజీలో

## కడు రమణీయం.... దేవదేవుడి కళ్యాణం

4లో

### ఉపాధి హామీ

# టెక్నికల్ అసిస్టెంట్ నిర్లక్ష్యం...



**ఖాజీపేట,మేజర్‌న్యూస్:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను భారత ప్రభుత్వం 2025 ఆగస్టు 25వ తేదీన ప్రవేశపెట్టిన ఒక బృహత్తరమైన పథకం ఈ పథకం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబంలో పనిని కోరిన వారికి కనీస వేతనంతో కూడిన 100 రోజుల పనిని కల్పించటం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ పథకం ద్వారా అనేకమంది ఉపాధి పొందుతూ ఉన్నారు అనేది ఎంత నిజమో అంతే అవినీతి జరుగుతున్నది అన్నది కూడా కాదనలేని నిజం. అందులో ప్రత్యేకించి ఉపాధి హామీ సిబ్బంది సైతం ఈ అవినీతికి సహకరిస్తున్నారన్నది బహిరంగంగా పలు సందర్భాల్లో తేటతెల్లమవుతూ వస్తుంది. కాజీపేట మండలం కాజీపేట గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం నాడు చెర్లోపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది కూలీలు కన్నెల వాగు చెరువు వద్దనున్న కొండ ప్రాంతాల్లోకి ఉపాధి హామీ పని నిమిత్తం వెళ్లారు. కొన్ని ఆరోపణల దృష్ట్యా సూర్య అక్కడికి వెళ్లి ఉపాధి హామీ పనిని సందర్శించగా అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం ...మిగతా 2పేజీలో

### ఎమ్మెల్యే వరద ఆధ్వర్యంలో టిడిపి నాయకుల

# కాగడాల ప్రదర్శన ర్యాలీ



వార్త 2పేజీలో

# బండి ఆదరవు..!

(మొదటి పేజీ తరువాయి)



చదివించుకుంటున్నారు. ఈ పరిశ్రమ యజమానికి లాభాలు అర్జెంట్ పెట్టడమే కాకుండా కూలీలకు ఉపాధి చూపుతోంది

**నాడు కళకళ....**

ఎర్రగుంట్ల మండలంలో రాతి గనులు అధికంగా ఉన్నాయి. ఇక్కడ గనుల్లో ఉన్న నాపరాయినీ మొదట్లో చేత్తో తొలచి మొలలు ద్వారా రాళ్లను చదరపు సైజులుగా తయారు చేసి గనుల నుంచి ఎద్దుల బండ్లపై నాపరాయ పరిశ్రమ కు చేర్చేవారు. పరిశ్రమలో ఆ రాళ్ళను వివిధ ఆకారాల్లో సైజులలో అందంగా తయారుచేసి వాటిని కోల్ కొత్త, ముంబాయి, ఢిల్లీ తమిళనాడు, పాండిచ్చేరి లతో పాటు తదితర పెద్ద నగరాలతో పాటు న్యూజిలాండ్, సింగపూర్ తదితర దేశాలకు కూడా ఎగుమతి చేసేవారు. టెక్నాలజీ పెరిగి నేపథ్యంలో గనుల్లో రాళ్లను వేరు చేసేందుకు కొత్త మిషన్లు అందుబాటులోకి వచ్చాయి. వాటి రవాణాకు ఎద్దుల బండ్లు స్థానంలో ట్రాక్టర్లు లారీలు, టిప్పర్లు వచ్చాయి. ఈ రాళ్ళను గతంలో ప్రభుత్వ కార్యాలయంలో ఇళ్ళ ముందు చప్పట్లగా వాడేవారు. ఈ రాయి కోసం ఇతర రాష్ట్రాల్లోనే ట్రేడర్లు నుంచి ఎక్కువగా ఆర్డర్లు వచ్చేవి, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వివిధ రకాల రాళ్లు మార్కెట్లోకి ఆక్రమించాయి, దీంతో ఒకప్పుడు ఢిల్లీ నుంచి గల్లి వరకు దద్దరిల్లిన నాపరాయి బండల వ్యాపారం ఇప్పుడు కలతప్పింది. పరిశ్రమలు మూత పడుతున్నాయి. కూలీలకు ఉపాధి కరువే పరిస్థితి నెలకొంది . ఎర్రగుంట్ల లో సుమారు 200 పరిశ్రమలు ఉండేవి. వీటిలో చాలావరకు పైగాని మూతపడ్డాయి. వీటిపైన ఆధారపడి సుమారు 15000 మందికి పైగానే కూలీలు ఉపాధి పొందుతున్నారు .

**నాపరాయి పరిశ్రమలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది**

ప్రభుత్వ స్పందించి నాప్రయ పరిశ్రమలకు విరివిగా సబ్సిడీ రూపంలో బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలి . అంతేకాకుండా మున్సిపల్ పరిధిలో పన్నుల పోటు కూడా అధికంగా ఉంది. దాన్ని కూడా పూర్తిగా తగ్గించాలని పరిశ్రమ యజమానులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో నగర పంచాయతి సాదారణ సమావేశము

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నగర పంచాయతి సాదారణ సమావేశము నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి,మున్సిపల్ చైర్పర్సన్ శివమ్మ అధ్యక్షత ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో పలు వార్డు ల్లోని సమస్యల, అధికారులు చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు తమ వార్డుల్లోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను కౌన్సిల్ ద్రుష్టికి తీసుకుని వచ్చారు. వార్డుల్లో ఉండే సమస్యలన్నీ త్వరలోనే క్లియర్ చేస్తామని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి కౌన్సిలర్లకు చెప్పారు.

## కిషోరీ బాలికలకు పోషణ అవసరాల పై అవగాహన కార్యక్రమం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:**ప్రొద్దుటూరు అర్బన్ దస్తగిరిపేట సెక్బార్ ఫరిదిలో శుక్రవారం నడింపల్లి -2 సచివాలయం లోని అంగన్‌వాడి సెంటర్ నందు వార్డు స్థాయి కిశోర బాలికల వికాసం వేసవి శిక్షణా కార్యక్రమంలో భాగంగా నా పోషణ అవసరాల కార్యక్రమం సూపర్వైజర్ నాగేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ హైమావతి విచ్చేసి మాట్లాడుతూ పోషణ అంటే ఏమిటి, మనం తినే ఆహారం నుంది పోషకాలు ఎలా పొందాలి, ఆహర సమూహాల గురించి, స్థూల, సూక్ష్మ పోషకాలు మనకు ఎక్కడ లభిస్తాయని వివరించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్ వైజర్ నాగే శ్వరి, ఏఎన్ఎం పద్మావతమ్మ, సచివాలయం ఎం. ఎస్. కె లు శైలజ, సురేఖ, అంగనవాడీ టీచర్లు సరస్వతి, లక్ష్మీ నారాయణమ్మ, శారద, జయలక్ష్మి కిషోరీ బాలికలు పాల్గొన్నారు.

# ఆగిన పల్లెపండుగ!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండగ అభివృద్ధి పనులు ఆశించిన మేర ముందుకు సాగటం లేదు. పూర్తయిన పనులకు బిల్లులు చెల్లింపు ఆగిపోవడంతో కాంట్రాక్టర్లు పనులను అర్ధాంతరంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. సంక్రాంతి నాటికే పూర్తి కావ లసిన పనుల్లో కొన్ని నేటికీ ప్రారంభమే కాలేదంటే పరిస్థితి అర్థమ వుతుంది. జిల్లాలోని 557 గ్రామపంచాయతీలలో పల్లె పండుగ కార్యక్రమం కింద 1,171 పనులను ప్రతిపాదించారు. వీటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం రూ.113 కోట్లను మంజూరు చేసింది. ఉపాధిహామీ పథకంలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో ఈ పనులు చేపట్టారు. ప్రారంభంలో పనులు జోరు గా ప్రారంభమైనప్పటికీ, ఆ తరువాత పనులు నత్తనడకగా సాగుతున్నాయి. ఈ పనులకు ఉపాధి హామీ నిధులు మంజూరవుతున్నప్పటికీ, పనులను పర్యవేక్షించి, సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత మాత్రం పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులకే ప్రభుత్వం అప్పగించింది. గతంలో వేజ్ కాంపొనెంట్ నిధులతో పాఠశాలల ప్రహరీ గోడలు, శ్మశానాల నిర్మాణాలు, అదే విధంగా గ్రామస్థాయిలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలు చేపట్టారు. అయితే కూటమి ప్రభుత్వం ముందుగా గ్రామాలలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో రహదారులు, సిమెంట్ కాలువలు, మిని గోకులాల పనులు చేపట్టడానికి సిద్ధపడింది. అయితే 2025 సంక్రాంతిలోగా పనులు చేయాలని ముందుగా నిర్ణయించినప్పటికీ, అప్పటికి కనీసం 25 శాతం పనులు కూడా పూర్తికాలేదు. దీంతో ప్రభుత్వం ఈ పల్లెపండుగ పనులు మార్చిలోగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించింది. ఆ గడువు కాస్తా ముగిసింది. అయితే ఇప్పటి వరకూ 70 శాతం పనులు కూడా పూర్తికానట్లుగా తెలుస్తోంది.

**నిలిచిపోయిన బిల్లుల చెల్లింపు..**

కడప జిల్లాలో ప్రతిపాదించిన 1,171 పనుల్లో నేటి వరకు 820 పనులు పూర్తయినట్లు తెలుస్తోంది. రూ.65.44 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. 53 పనులు ఇంకా ప్రారంభమే కాలేదని తెలుస్తోంది. 198 పనులు వివిధ దశ లో ఆగిపోయాయి. అయితే దీనికి కారణం బిల్లుల చెల్లింపు జరగకపోవడమేనని స్పష్టంగా తెలుస్తోంది. సంక్రాంతికి పూర్తి చేయాలని భావనతో పథకం ఆరంభంలో ప్రతివారం బిల్లుల చెల్లింపులు సక్రమంగా జరిగాయి. ఆ మేరకు పనులు కూడా వేగంగా సాగాయి. ప్రస్తుతం బిల్లుల చెల్లింపులు నిలిచిపోవడంతో చాలావరకు పనులు ఆగిపోయాయి. కేంద్రం నుంచి ఉపాధిహామీ పథకం నిధులు విడుదల కాకపోవడంతోనే బిల్లుల చెల్లింపు జరగడంలేదని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో పూర్తయిన పనులకు రూ.52 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉంది. 2024 డిసెంబర్ చివరి నుంచి బిల్లులు రాకపోవడంతో ఎక్కడికక్కడ పనులు నిలిచి పోయాయి. ఫలితంగా చాలాచోట్ల పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. బిల్లులొచ్చే వరకు తిరిగి పనులు పునః ప్రారంభమయ్యే అవకాశం కనిపిం చడంలేదు. అయితే అధికారులు మాత్రం బిల్లులు త్వరగానే విడుదలవుతాయని, ఆందోళన అక్కర్లేదని చెబుతున్నారు.



**జూన్ చివరికైనా పూర్తయ్యేనా..**

పల్లె పండుగ కార్యక్రమం కింద చేపట్టిన పనులను ఈ ఏడాది జూన్ చివరికైనా పూర్తిచేయాలని ప్రభుత్వం స్పష్టమైన సూచనలు చేసింది. అయితే, పెండింగ్ బిల్లులు విడుదలైన తర్వాతే పనులు ప్రారంభిస్తామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. దీంతో జాప్యం తప్పడం లేదు. ఇప్పటివరకు 70 శాతం పనులు పూర్తికాగా మిగిలినవి వివిధ దశల్లో నిలిచి పోయాయి. వీటిని త్వరితగతిన పూర్తి చేయించేందుకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే వాటిని పూర్తి చేసేందుకు రూ.34 కోట్ల వరకు అవసరం ఉంటుంది. ఇప్పటికే జిల్లా అధికారులు పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపారు. నిధుల విడుదలకు వేచి చూస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ పల్లె పండుగ పనుల బిల్లుల చెల్లింపు పై కూడా ప్రభుత్వం జాప్యం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# విధుల్లో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

బహిర్గతమైంది. ఈ ఉపాధి హామీ పనులను స్వయంగా పర్యవేక్షించాల్సిన భాధ్య క్షేత్ర సహాయకురాలు తన వ్యక్తిగత పనుల నిమిత్తం సెలవులో ఉంది. క్షేత్ర సహాయకురాలి తర్వాత పనులను స్వయంగా పర్యవేక్షించి ప్రతి గ్రూప్ యొక్క ఫోటోలను తీసుకుని అప్లోడ్ చేయాల్సిన బాధ్యత సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్‌ది. ఈ క్షేత్ర సహాయకురాలు సెలవుల్లో ఉన్నప్పటికీ సదరు టెక్నికల్ అసిస్టెంట్ కనీసం పని వద్దకు వెళ్లి పరిశీలించిన దాఖలాలు లేవు ముందుగానే ఖాజీపేట పంచాయతీ లో ఉపాధి హామీ యందు అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఫిర్యాదులు చాలా ఉన్నాయి. ఇలాంటి తరుణంలో ఎంతో జాగ్రత్తగా ఎలాంటి ఆరోపణలకు ఆస్కారం లేకుండా దగ్గరుండి పనులను పర్యవేక్షించాల్సిన టెక్నికల్ అసిస్టెంట్ ఆ వైపుకే వెళ్లక పోవడం గమనార్హం. ఏ గ్రూపులో ఎవరెవరు పనికి వచ్చారు తదితర విషయాలన్నీ మేట్లకే వదిలేయడంతో పనికి రానివారిని సైతం వచ్చినట్లు చూపి నిధులను దారి మళ్లించడానికి ఆస్కారముంది. ఇక పనికి వచ్చిన వారిని ఫోటో లు తీసి అప్లోడ్ చేస్తున్నాం కదా అనే వాదన వస్తె ఒకరి స్థానంలో ఇంకొకరిని నిలబెట్టి ఫోటోలు తీస్తున్న ఘటనలు కోకొల్లలు . ఇలాంటి ఘటనలు జరుగ కుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరి స్తుండటం పలు అనుమానాలకు తెరతీస్తోంది. గతంలో జరిగిన , ప్రస్తుతం జరుగుతున్న అవినీతి ఆక్రమణలకు అధికారులే ఊతమిచ్చారా అన్న అనుమా నాలు సైతం కలుగుతున్నాయి. వారానికి మూడు సార్లు ఉపాధి హామీ పనుల తీరు తెన్నులను పరిశీలించాల్సిన అధికారులు మొక్కుబడిగా దగ్గరగా ఉన్న పంచాయితీల్లో చేస్తున్న పనుల వద్దకు వెళ్లి పనులను తనిఖీలు చేస్తున్నట్లు ఫోటోలు దిగి వాటిని అప్లోడ్ చేసి మమ అనిపిస్తున్నారు అనే ఆరోపణలు సైతం వస్తున్నాయి.

**టెక్నికల్ అసిస్టెంట్ వివరణ :**

ఫీల్డ్ అసిస్టెంట్ లేని సమయాన పనులను పర్యవేక్షించి వారి హాజరు వేసి వారి ఫోటోలను అప్లోడ్ చేయాల్సిన బాధ్యత గురించి అడుగగా నాకు హాజరువేసి పనులను పర్యవేక్షించాల్సిన, హాజరు వేయాల్సిన బాధ్యత నాకు లేదు అని తెలిపారు.

**ఏపీఓ వివరణ :**

క్షేత్ర సహాయకుడు లేని లేదా సెలవులో ఉన్న సమయాన అక్కడి పనులను పర్యవేక్షించి హాజరు పంపాల్సిన బాధ్యత టెక్నికల్ అసిస్టెంట్ దే అని ప్రస్తుతం త్రిపురవరం పంచాయితీ లో అక్కడి క్షేత్రసహాయకుడు లేకపోతే టెక్నికల్ అసిస్టెంట్ అన్నింటినీ పర్యవేక్షిస్తున్నాడని తెలిపారు.

బాధ్యత గల టెక్నికల్ అసిస్టెంట్ హెూదాలో ఉండి నాకు ఎలాంటి బాధ్యత లేదు నాకు ఎలాంటి సంబంధం లేదు అని అంటున్న టెక్నికల్ అసిస్టెంట్ కి తన ఉద్యోగం పట్ల ఎలాంటి అంకితభావం ఉందో ఉన్నతాధికారులు గ్రహించాల్సి ఉంది.

# ఎమ్మెల్యే వరద ఆధ్వర్యంలో టిడిపి నాయకుల కాగడాల ప్రదర్శన ర్యాలీ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:**

ఇటీవల పెహల్గామ్ లో జరిగిన ఉగ్రముకల దాడికి ధీటుగా ఎదుర్కొంటు పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి సమక్షంలో శుక్రవారం భారీగా కాగడాల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీ రోడ్డు లోని గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి అక్కడి నుండి ర్యాలీగా రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం వరకు ర్యాలీ కొనసాగింది అనంతరం ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ ఉగ్రవాదుల ను సుధా ముట్టించడంలో భారత సైనికులు చూపిస్తున్న తెగువను ఆయన కొనియాడారు. ఇలాంటి సమయంలో భారతదేశ ప్రజలు సైనికులకు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య కొత్తపల్లి సర్పంచ్ కొలిరెడ్డి శివచంద్రారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురాం రెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మండ్ల మల్లికార్జునరావు రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులు బేపారి జాకీర్ అహ్మద్ బేపారి గౌస్ బాషా బేపారి ఆరిఫ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కామిశెట్టి బాబు 30 టిడిపి నాయకులు మీగడ చంద్రశేఖర్ రెడ్డి మరియు పెద్ద ఎత్తున మాజీ సైనికులు దేశభక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి గాయాలు



చక్రాయపేట మేజర్‌న్యూస్: చక్రాయపేట మండలం మారెళ్ళ మడక వద్ద శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ అదుపుతప్పి క్రింద పడింది ఈ ప్రమాదంలో బురుజు పల్లి కాలనీకి చెందిన మూలి రామిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు ఆయన తోపాటు వేముల మండలం చాగలేరు గ్రామానికి చెందిన దిద్దికుంట కొండారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 అంబులెన్స్ లో వేంపల్లి ప్రభుత్వా సుపత్రికి తరలించారు.

# వైవియు. ఎన్.ఎస్.ఎస్. వలంటీర్లకు కువెంపు యూనివర్సిటీ ప్రశంసలు




పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : కర్ణాటకలోని కువెంపు యూనివర్సిటీ ఈ నెల 3 నుంచి 9 వ తేది వరకు నిర్వహించిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌లో వైవియు విద్యార్థులు రాణించారు. పలు రాష్ట్రాల నుంచి 100 మంది విద్యార్థులు హాజరైన ఈ క్యాంపులో యోగి వేమన విశ్వవిద్యాలయం వాలంటీర్లు ప్రతిభ చూపారు. వైవియు ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో వై.వీ.యూ. క్యాంపస్ కళా శాల నుంచి 5 మంది. వైయస్సార్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ నుండి ఇద్దరు, ఎస్.కే.ఆర్. ఉమెన్స్ కాలేజ్ నుంచి ఇద్దరు వాలంటీర్లు, వీరితోపాటు ఎన్ఎస్–ఎస్ యూనిట్–9 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. శ్రీనివాసరావు కంటింజెంట్ లీడర్ గా రాష్ట్రము తరుపున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ రాష్ట్ర సంస్కృతి, యోగి వేమన యూనివర్సిటీ వైభవాన్ని, వివిధ పాటల, ఆటలు, నాటకము, నృత్యం, కల్చరల్ ప్రోగ్రామ్స్ ల రూపములో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు పరిచయం చేశారు.ఈ కార్యక్రమం ప్రతిభ కనబరిచిన ఈశ్వర్, సిరి చందనకి బెస్ట్ వాలంటీర్ అవార్డు పొందారు. వీరితో పాటు డా. కె. శ్రీనివాస రావు, యూనిట్ –9 ప్రోగ్రాము ఆఫీసర్ కి బెస్ట్ ప్రోగ్రాము ఆఫీసర్‌గా కువెంపు యూనివర్సిటీ నుంచి అవార్డ్ తో పాటు సత్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వ్యర్థాల ఏరివేత యోగ, రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు పరిచయం చేశారు. అవార్డు పొందిన వారిని వై.వి.యు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. వెంకట రామిరెడ్డి అభినందనలు తెలిపారు.

# గంజాయి గ్యాంబ్లింగ్ కేసులో 9 మంది అరెస్ట్



ఖాజీపేట మేజర్‌న్యూస్ : ఖాజీపేట మండలం చెన్నము క్కపల్లి దగ్గర పేకాట ఆడుతూ గంజాయి అమ్మకాలు చేస్తున్న తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు సిఐ మోహన్ తెలి పారు. శుక్రవారం నాడు నిర్వ హించిన విలేకరుల సమా వేశంలో ఆయన వివరాలు తెలి యజేస్తూ చెన్నముక్కపల్లి దగ్గర గల ఒక కోళ్ల ఫారం దగ్గర చెట్ల కింద కొంతమంది వ్యక్తులు జూదం ఆడుతూ గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం రావడంతో మెరుపు దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో జూదం ఆడుతూ గంజాయి అమ్ముతున్న తొమ్మిది మందిని పట్టుకోగా ముగ్గురు పారిపోయినట్లు తెలిపారు. అరెస్టు చేసిన వారి నుండి 52 పేక ముక్కలు, 20,500 నగదు మరియు రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అరెస్టు కాబడిన వారిలో ఖాజీపేట మండలం చెన్నముక్క పల్లికి చెందిన దుర్గం ఖాదర్బాషా, ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామానికి చెందిన రెడ్డెం శివ లక్ష్మీనారాయణ రెడ్డి, చెన్నూరు మండలం దౌలతాపురానికి చెందిన సిద్ధం గారి గురు మహేశ్వర్ రెడ్డి, చెన్నూరు మండలం బెస్త కాలనీకి చెందిన మాచపల్లి గుర్రప్ప, పెండ్లిమర్రి మండలం పాతసంగటి పల్లి గ్రామానికి చెందిన ఇరగమ్ రెడ్డి భరత్ రెడ్డి , కడప మండలం ఆలంఖాన్ పల్లి గ్రామానికి చెందిన నాగూర్ భాష, వల్లూరు మండలం కొట్లూరు గ్రామానికి చెందిన షేక్ కమల్ భాష , కడప టౌన్ కి చెందిన ఆకుల లక్ష్మిరెడ్డి , చింతకొమ్మదిన్నె మండలం కమ్మవారి పల్లికి చెందిన గజ్జల నాగేంద్ర రెడ్డిలు ఉన్నారు. వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. దాడుల్లో సిఐ మోహన్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ వైపు చూడాలంటే హడలెత్తాల్సిందే : విశ్వహిందూ పరిషత్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: భారత్ వైపు చూడాలంటే హడలెత్తాల్సిందేనని, భారత్‌తో పెట్టుకుంటే ఉగ్రవాదులకు కాలం చెల్లినట్లేనని విశ్వహిందూ పరిషత్ నాయకులు చీరాల నాగార్జున రావు, మారెళ్ళ మల్లికార్జునరావు తెలిపారు. శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారత సైనికులకు తామంతా వారి వెంటే ఉంటాం అంటూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని రామేశ్వరం వద్ద గల ముక్తి రామలింగేశ్వరం స్వామి దేవాలయం వద్ద నుండి గాంధీ రోడ్డు, టీబిరోడ్డు, రాజీవ్ సర్కిల్ మీదుగా జయహో భారత్ అనే నినాదాలతో పుట్టపర్తి సర్కిల్ వరకు ఈ ర్యాలీ సాగింది. విశ్వహిందూ పరిషత్ నాయకులు చీరాల నాగార్జున రావు, మారెళ్ళ మల్లికార్జునరావు మాట్లాడుతూ పహల్గాంలో జరిగిన మారణకాండము బదులుగా మన సైనికులు పాకిస్తాన్ ఉగ్రముకల మీద దాడి చేసి 9 చోట్ల వారి స్థావరాలను ధ్వంసం చేసి ఉగ్రవాదులను మట్టు పెట్టడం జరిగిందన్నారు. ఉగ్రవాదులు తమ ఆడవారి నుదుటున బొట్టు తీసి వారి ఉసురు కొట్టుకున్నారని, అందుకనే భారత ప్రభుత్వం సింధూర అనే పేరుతో మహిళా సైనికుల తోనే వారిని మట్టు పెట్టడం జరిగింది భారత శక్తి ఉగ్రముకులకు పాకిస్తాన్ సైనికులకు తెలియజేసేలా దెబ్బ కొట్టింది కానీ భారత సైనికులు మీద యుద్ధం చేతకాక భారత్లోని సామాన్య పౌరుల మీద దాడి చేసి చంపడం వీరికి పంద చర్య అని వివరించారు. కానీ భారత్ అలా చేయకుండా ఉగ్రవాదుల స్థావరాలు మీద పాకిస్తాన్ ఆర్మీ మీద దాడులు చేస్తూ విరోచితంగా విజయం విజయం సాధించిందన్నారు. ఈ విజయానికి సంఘీభావంగానే సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీ నిర్వహించినట్లు వారన్నారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు నాగ ముని రెడ్డి, కాల్వ చలపతి, మార్కండేయ, మురళి, బిజెపి పట్టణ అధ్యక్షుడు వంగదార నరేంద్రరావు, భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, చలపతి, రాగల రమణయ్య, నరేష్ కుమార్ , రవితేజ,పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పాలేటి గంగమ్మ (మంచాలమ్మ) తిరుణాల మహోత్సవం

**ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి**



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం మండలంలోని టి చదిపిరాళ్ల గొల్ల పల్లె గ్రామాల మధ్య వెలసి ఉన్న శ్రీ పాలేటి గంగమ్మ (మంచాలమ్మ) తిరునాల మహోత్సవాన్ని వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు శుక్రవారం ఆలయ 18 వ వార్షికోత్సవ సందర్భంగా ఉదయం గణపతి పూజ అభిషేకములు అఖండ దీపారాధన ప్రధాన కార్యదర్శి స్థాపన అమ్మవారికి అభిషేకాలు మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమంలో నిర్వహించారు చదిపిరాల గొల్లపల్లి గ్రామాలతో పాటు మండల పరిధిలోని అనేక గ్రామాల నుంచి భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు ఉదయం మధ్యాహ్నం రాత్రి కి దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు, సాయంత్రం అమ్మవారిని అలంకరించి ప్రత్యేక వాహనంలో గొల్లపల్లి చదిపిరాల గ్రామాలలో ఊరేగింపు నిర్వహించారు. అలాగే పాల పళ్ల ఎడ్లచే బండలాగుడు పోటీలు నిర్వహి%శీ%చి విజేతలకు వరుసగా 25000 20,000 15,000 10వేలు 7వేలు 5 వేలు 3 వేలు బహుమతులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఏ.పి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మైదుకూరు తాలూకా ఎన్నికలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : స్థానిక వెలుగు ఆఫీస్‌లో ఎన్నికల అధికారి బి.వి. చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మైదుకూరు తాలూకా ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో మైదుకూరు తాలూకా అధ్యక్షులుగా డి. వెంకటేశ్వర్లు, సెక్రటరీగా ఆర్. నరసింహ ప్రతాప్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కె. వీరాంజనేయులు, ఆర్గనైజేషన్ సెక్రటరీగా పి. రుద్రయ్య, వైస్ ప్రెసిడెంట్స్‌గా యస్.జహర భీ, పి.పవన్ కుమార్, టి. లక్ష్మి కాంతమ్మ, టి. విజ్జి వినీత్, ఎం. శివ గంగా రాజు, పి. ప్రత్యుష, వై. రఘునాథ్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీస్, పి. శివ నాగ మణి, పి. వెంకటయ్య, యస్. సురేంద్ర, సి. మణి, టి. ప్రసాద్, హెచ్. సతీష్ కుమార్, జి. భారతి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యస్. కృష్ణ ప్రసాద్, జిల్లా సెక్రెటరీ జె. సుదర్శన్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి సి.నాగరాజు పాల్గొన్నారు.

# కోమనూతలలో పోలీసు కళా జాగృతి నాటక ప్రదర్శన



లింగాల మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని కోమనూతల గ్రామంలో శుక్రవారం రాత్రి కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ, న్ వి రమణ సమక్షంలో లింగాల ఎస్ఐ మధుసూదన్ రావు సమక్షంలో పోలీస్ కళా జాగృతి బృందముచే గొప్ప నాటక ప్రదర్శన గ్రామంలోని ప్రజలకు రైతులకు మురా కష్టాలపై అవగాహన సదస్సు ఫ్యాక్షన్, మటక, పేకాట ఫైబర్ నేరగాల అవగాహన ఆ గ్రామ సమాజాలను మేల్కొలిపేందుకు, కళా రూపంలో చైతన్యాన్ని ప్రసారం చేసిన పోలీసుల నాటిక 'కళా జాగృతి నియమించారు. సైబర్ నెరవేల గురించి నాటక రూపంలో ఆ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి ఏదైనా వివరాలకు1930 కాల్ చేసి పోలీస్ సిబ్బందిని సంప్రదించి అమౌంట్ తిరిగి వచ్చేలా అవగాహన కల్పించారు.కడప జిల్లా నుండి వచ్చిన పోలీస్ కళాకారుల బృందం ఫ్యాక్షన్ వల్ల సొంత కుటుంబాలే నాశనం కావడం, పేకాట, బెట్టింగ్ వల్ల జీవితాలు పాడైతాయని నాటక బృందంలో వారు వివరించారు. ఎలా చికాకులకు గురవుతాయో నాటకీయంగా, హృదయాలను కదిలించే శైలిలో చూపించారు. కొన్నేళ్ల కిందట ఫ్యాక్షన్ బాచితో విలవిలలాడిన కోమన్నతల గ్రామంలో ఈ నాటిక ఒక కొత్త జ్ఞాపకం అయ్యింది. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయోగంగా నిలిచింది. "ఇలాంటి కార్యక్రమాల వల్ల మాకు చైతన్యం కలుగుతోంది. పోలీస్ అన్నాక భయపెట్టే వారే అనుకునే మనల్ని ఇప్పుడు మార్గనిర్దేశకులుగా చూడగలిగే స్థాయికి తీసుకెళ్తున్నారు" అని కొంతమంది యువకులు తెలిపారు.ఈ ప్రదర్శనలో పులివెందుల రూరల్ సీఐ, న్ వి రమణ,లింగాల ఎస్ఐ మధుసూదనరావు వారి సిబ్బంది, తదితరులు కోమన్నతల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నాటికను ఆసక్తిగా తిలకించారు.

# గంజాయి విక్రేతలు అరెస్టు

**1500 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్లు స్వాధీనం**

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: గంజాయి విక్రేతలు అరెస్టు చేసి వారి నుండి 1500 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణా రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని రామేశ్వరం ఆర్టీపిపి రోడ్డు లోని పెన్నా నదిలో గల బ్రిడ్జి పిల్లర్ వద్ద గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారం అందడంతో ప్రొద్దుటూరు టౌన్ ఆర్ట్స్ కాలేజి రోడ్డుకు చెందిన షేక్ హుస్సేన్ బాష అలియాస్ గూగుడు, సయ్యద్ ఖాదర్ అలియాస్ కదీర్, షేక్ జమాల్ బాష, పవర్ హౌస్ రోడ్డు కు చెందిన టప్ప నసీర్ రసూల్ లను అదుపులోకి తీసుకొని వారి నుండి 1500 గ్రాముల గంజాయి, 5 టచ్ స్క్రీన్ మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచామని తెలిపారు. కార్యక్రమంలో వన్ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరమరణం పొందిన మురళికి అశ్రునివాళి

**దేశ భద్రతలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన మురళి నాయక్ త్యాగాన్ని మరువలేం**

**మురళి నాయక్ వీరమరణం పై వైయస్ అవినాష్ రెడ్డి ఘన నివాళులు**




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** దేశ భద్రతలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన మురళి నాయక్ త్యాగాన్ని మరువలేనిదని, మురళి నాయక్ వీరమరణం పై వైయస్ అవినాష్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఆయన చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమంటూ నివాళులర్పించారు. జమ్ముకశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీనాయక్ స్వస్థలం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం కళ్ళి తండా గ్రామం, మురళీనాయక్ వీరమరణంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, దేశభద్రతలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన మురళీనాయక్ త్యాగాన్ని మరువలేం మురళీనాయక్ కుటంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మురళీనాయక్ కుటుంబానికి ఆయన సంతాపం ప్రకటిస్తూ శోకతప్తులైన వారి కుటుంబీకులకు వైయస్ జగన్ అవినాష్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కడు రమణీయం.... దేవదేవుడి కళ్యాణం

**శేష వాహనంపై స్వామివారు**







**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** వెల్లాల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ ఆవరణంలోని శ్రీ సంజీవరాయ స్వామి కళ్యాణ మండపంలో స్వామివారి కళ్యాణం జరిగింది ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక ఆసనం పై కూర్చుండబెట్టి విశ్వక్సేన పూజ స్వామి అమ్మవార్ల పూలమాలల మార్పిడి ఎదుర్కోళ్ళు రక్షాబంధనం మధుపర్కం తదితర పెళ్లి తంతును అర్చకులు ఘనంగా నిర్వహించారు అనంతరం వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ మాంగల్య ధారణతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణం కన్నులు పండుగగా జరిగింది బ్రహ్మోత్సవాల్లో అనాదిగా లోక కళ్యాణార్థం ఈ కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు ఇక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు బ్రహ్మోత్సవాల రెండోవరోజు ఈ కళ్యాణోత్సవాన్ని జరిపారు ప్రత్యేక పూజలు అనంతరం రాత్రి శేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామిభక్తులకు దర్శనమిచ్చారు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే తనయుడు టిడిపిరాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు టిడిపి నేత డాక్టర్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి స్వామివార్లనుదర్శనం చేసుకుని కళ్యాణ ఉత్సవాన్ని తిలకించారు వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరించారు ఈ కళ్యాణోత్సవకార్యక్రమంలో బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణ మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి మాజీ దేవస్థానం చైర్మన్ సుంకుగారిరామ సుబ్బారెడ్డిశ్రీకాంత్ రెడ్డి పద్మావతమ్మ యన్నంకిషోర్ కుమార్ రెడ్డి గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి నరసింహారెడ్డి అశోక్ మహారాజరెడ్డి భూపాల్ రెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ ఉభయ దారులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## హుండీల ద్వారా మఠం ఆదాయం 47.26 లక్షలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : జగద్గురు త్రికాలజ్ఞాని శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను రాష్ట్ర దేవాదాయ శాఖ కర్నూల్ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురు ప్రసాద్, ఇన్స్పెక్టర్లు జనార్ధన్, శివయ్య, ఈ.ఓ శ్రీధర్, మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, పూర్వపు మఠాధిపతి కుమారులు వెంకటాద్రి స్వామి, వీర భద్ర య్య స్వామి, దత్తాత్రేయ స్వామి, గోవింద స్వామి,సమక్షంలో మఠం ప్రాంగణం నందు 7 శాశ్వత, 4 తాత్కాలిక హుండీలు శుక్రవారం లెక్కింపు నిర్వహించారు. అందులో 47లక్షల 26వేల 627 రూపాయలు హుండీల ద్వారా ఆదాయం వచ్చి నట్లు కర్నూలు డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. ఈ హుండీలు మార్చి 21 నుండి మే 9 వరకు ఏర్పాటు చేసిన 11 హుండీలని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ పేర్కొన్నారు. అలాగే ఉండిల ద్వారా 8 గ్రాములు బంగారం, 530 గ్రాములు వెండి వచ్చిందన్నారు. హుండీల లెక్కింపు కార్యక్రమంలో సేవ సమతి సభ్యులు, భక్తులు, స్థానికులచే నిర్వహించడం జరిగిందన్నారు.

## వీర జవాన్లకు మద్దతుగా ఆలయంలో ప్రత్యేక పూజలు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు లోని శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కూటమి నాయకుడు పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో భారత సైన్యానికి మద్దతుగా ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పాకిస్తాన్ సైన్యం చేతిలో మరణించిన మురళి నాయక్ మరణానికి నివాళులుగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. సరిహద్దుల్లో ఉన్న భారత ప్రజలకు, యుద్ధంలో పాల్గొంటున్న సైనికులకు మంచి జరగాలని ఆకాంక్షిస్తూ ఆలయంలో పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. భారత సైన్యానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారు పాకిస్తాన్ ను చిత్తు చేసి విజయం అందుకోవాలని ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి కోసం ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

**ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోరా అంటూ నిలదీత**



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలంలోని పాత అట్లూరు గ్రామ ప్రజలు గత వారం రోజులుగా నీటి కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు వారం రోజుల క్రితం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి విద్యుత్ మూడు రోజులుగా నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనంతరము గత నాలుగు రోజులుగా మంచినీటి పథకం కోసం ఏర్పాటుచేసిన మోటారు సక్రమంగా పనిచేయకపోవడంతో నీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు రెండు రోజుల నుండి మోటారు కాలిపోవడంతో నీటి సమస్య ఎక్కువైందని ప్రజలు వాపోతున్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 30 కుటుంబాలు నివాసం ఉంటున్నామని గ్రామంలో ఎక్కువగా పశు వులు ఉన్నాయనీ రోజు పశువుల కోసం నీరు ఎక్కువగా అవసరం ఉంటుందనీ మోటారు కాలిపోవడంతో వ్యవసాయ మోటార్ల దగ్గరికెళ్ళి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందనీ వెంటనే నీటి సమస్యను ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలి

**వారి కుటుంబాన్ని కేంద్ర, ప్రభుత్వాలు ఆదుకోవాలి**

**కడప జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి**



**తొండూరు, మేజర్‌న్యూస్ :** సత్యసాయి జిల్లాకు చెందిన జవాను మురళి నాయక్ యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వైకాపా కడప జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశం కోసం మురళి నాయక్ వీర మరణం పొందారు అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మురళి నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మురళి కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉండాలని ఆయన కోరారు.

## మహా ప్రసాద వితరణతో ముగిసిన ఆరాధన మహోత్సవాలు

**భక్తులకు దగ్గరుండి మహా ప్రసాదాన్ని పంపిణీ చేసిన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ**



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 332వ గురుపూజ మహోత్సవాలు ఆరోజులపాటు అంగరంగ వైభవంగా జరిగి మహా ప్రసాద వితరణతో ముగిశాయి చివరి రోజైన మహాప్రసాద్ వినియోగం రోజు స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని అనంతరం మహా ప్రసాద విత్తరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి మహా ప్రసాదాన్ని స్వీకరించారు చివరి రోజు ప్రాతః కాలం నుండి సుప్రభాత సేవలు అభిషేకాలు కుంకుమార్చన కార్యక్రమాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పూర్వపు మఠాధిపతుల కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి శ్రీ వీరభద్ర స్వామి శ్రీ వీరంభట్లయ్య స్వామి శ్రీ దత్తాత్రేయ స్వామి శ్రీ గోవింద స్వామి శ్రీ వరద స్వామి వారిచేత ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మహా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ మహా ప్రసాదాన్ని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు అందరికీ కూడా ప్రసాదం అందేలాగా తగు చర్యలను చేపడుతూ వారే స్వయంగా భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు ఆరు రోజులపాటు సాగిన ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయంలో చలువ పందిళ్లను ఏర్పాటు చేసి వేసవిని దృష్టిలో ఉంచుకొని వచ్చిన భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు చల్లకి నీళ్లు పంపిణీ చేస్తూ భక్తులకు సకాలంలో స్వామివారి దర్శనం కలిగేలాగా ఏర్పాట్లను చేశారు ఆరు రోజులపాటు రోజుల ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ సీఐ శివశంకర్ ఎస్సై శివప్రసాద్ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

# రాష్ట్ర ఉత్తమ సంక్షేమ అధికారినిగా ఎంపిక కావడం హర్షనీయం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో పులివెందులకు చెందిన ప్రభుత్వ గిరిజన సమీకృత బాలికల వసతి గృహం విద్యార్థినిలు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన హాస్టల్ వార్డెన్ శ్రీమతి ఈరి కళావతి గిరిజన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గిరిజన డైరెక్టర్ సదా భార్గవి పేర్కొన్నారు. అమరావతిలోని తుమ్మల పల్లె కళాక్షేత్రంలో పదో తరగతిలో గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలలో 2024- 25 10వ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్ర ప్రథమ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మంత్రులు డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి గుమ్మిడి సంధ్యారాణి, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాన్ని సీల్డ్ చేతులమీదుగా ఉత్తమ సంక్షేమ అధికారినిగా అవార్డు అందుకుంటున్న పులివెందుల ప్రభుత్వ గిరిజన సమీకృత బాలికల వసతి గృహం సంక్షేమ అధికారి ఇ .కళావతి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతి అందరూ గర్వించ దగ్గట్లు ఫలితాలు పులివెందుల ప్రభుత్వ గిరిజన సమీకృత బాలికల వసతి గృహంలో విద్యార్థులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. పతి విద్యార్థి కష్టపడి ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలతో పాటు అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు.

# ట్రైనీ టైలర్ ఉద్యోగ ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించిన ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్



వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేములలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ పులివెందుల ఆద్వర్యంలో ట్రైనీ టైలర్ ఉద్యోగ ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి కుటుంబం పేదరిక నిర్మూలనకు వెలుగు డి ఆర్ డి ఏ ద్వారా కల్పించే శిక్షణ ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని,ప్రతిభ కు పేదరికం అడ్డు కాదని మహిళలు పట్టుదల తో మహిళా సాధికారత వైపు అడుగులు వేయాలని సూచించారు.ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్వ్యూలకు హాజరైన మహిళలకు సూచించారు.ఈ సందర్భంగా సి డాప్ ప్లేసెమెంట్ ఆఫీసర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ సి డాప్ ద్వారా శిక్షణ మరియు ఉపాధి మార్గాలు అన్వేషణ చేయడం గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి పెంచడం, స్కిల్స్ నేర్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ హెచ్ఆర్ ఎక్సక్యూటివ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎంపికైనటువంటి 23 మంది మహిళలకు ట్రైనీ టైలర్లగా కంపెనీ ద్వారా సమాచారం అందుతుందని సోమవారం నుండి విధులకు హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు హరికృష్ణ, గంగ రాజు జాబ్స్ కోఆర్డినేటర్ మల్లీశ్వరి, గంగరాజు పాల్గొన్నారు

# నగరానికి దూరంగా పందుల పెంపకం చేపట్టాలి

## మున్సిపల్ కమిషనర్ శేష ఫణి

యర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్ నగర ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడటమే తమ ప్రథమ కర్తవ్యమని యర్రగుంట్ల నగర పంచాయతీ కమిషనర్ పి. శేషఫణి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని పందుల పెంపకదారులతో శుక్రవారం ఆయన మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా కమిషనర్ మాట్లాడుతూ...నివాస ప్రాంతాల్లో పందుల పెంపకం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈమేరకు ప్రజల నివాసాల మధ్య పందుల పెంపకం వలన కలిగే అపకారాలు, దుర్వాసన, వ్యాధులవ్యాప్తి వంటి అంశాలపై



పందుల పెంపకదారులకు వివరించారు. వీలైతే పందుల పెంపక దారులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేక సమీక్షా సమావేశంలో యర్రగుంట్ల సీఐ పి. సురేష్ బాబు, తహసీల్దార్ కె. శోభన్ బాబు, వెటర్నరీ డాక్టర్ బి. మునెయ్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కిషోరీ బాలికలకు పోషణ అవసరాలపై అవగాహన కార్యక్రమం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు అర్బన్ దస్తగిరిపేట సెక్టార్ ఫరిదిలో శుక్రవారం నడింపల్లి -2 సచివాలయం లోని అంగన్ వాడి సెంటర్ నందు వార్డు స్థాయి కిశోర బాలికల వికాసం వేసవి శిక్షణా కార్య క్రమంలో భాగంగా నా పోషణ అవసరాల కార్యక్రమం సూపర్వైజ ర్ నాగేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ హైమావతి విచ్చేసి మాట్లాడుతూ పోషణ అంటే ఏమిటి, మనం తినే ఆహారం నుంది పోషకాలు ఎలా పొందాలి, ఆహర సమూహాల గురించి, స్థూల, సూక్ష్మ పోషకాలు మనకు ఎక్కడ లభిస్తాయని వివరించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్ వైజర్ నాగేశ్వరి, ఏఎన్ఎం పద్మావతమ్మ, సచివాలయం



ఎం.ఎస్.కెలు శైలజ, సురేఖ, అంగనవాడీ టీచర్లు సరస్వతి, లక్ష్మీ నారాయణమ్మ, శారద, జయలక్ష్మి కిషోరీ బాలికలు పాల్గొన్నారు.



# చిలంకూర్ పిహెచ్సిలో అదనపు కమ్యూనిటీ హాల్ నిర్మాణం

## ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సహకారంతో అదనపు కమిటీహాల్

ఎర్రగుంట్ల రూరర్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలోని చిలంకూరు ప్రభుత్వ ఆరోగ్య వైద్య కేంద్రంలో అదనపు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు జోరుగా జరుగుతుంది. ఇటీవల ఈ ఆసుపత్రిని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అకస్మాత్తుగా పరిశీలించారు. అప్పుడు ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్లు సాయిచరిత రెడ్డి, గణేష్ కుమార్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది సమావేశమునకు చాలా ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. దీంతో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి స్పందించి వెంటనే తన సొంత నిధులతో ఆసుపత్రి ఆవరణంలో సుమారు 50 మంది సిబ్బంది సమావేశాన్ని కావలసిన అదనంగా కమిటీ హాల్ను నిర్మించి దలిచారని వారికి తెలియజేశారు. దీంతో ఆసుపత్రి ఆవరణంలో అదనపు సమావేశం కొరకు కమిటీ హాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతూ ఉన్నాయి.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి



కలసపాడు మేజర్ న్యూస్ . కలసపాడు మండలంలో చర్చి క్యాంపస్లో ఫాదర్ కొత్తపల్లి సామెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థినీ విద్యార్థులకు స్పోకన్ ఇంగ్లీష్ పై చక్కటి అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్న ఆర్సిఎం చర్చి ఫాదర్ కొత్తపల్లి మనోహర్ సేవలు మరువలేనివని, మండల సిపిఐ కార్యదర్శి గుడిమే సునీల్ తెలిపారు. శుక్రవారం క్యాంపస్ లో సుమారు 130 మంది విద్యార్థినీ విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగించే విధంగా ఏర్పాటు సమ్మర్ క్యాంపు ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ మండలంలో విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు అనేక విధాలుగా సాంస్కృతిక కార్యక్రమాలను, భాషా నైపుణ్యం పెంచే విధంగా, చక్కటి అధ్యాపకులను, స్పోకెన్ ఇంగ్లీష్, పిల్లలకు అర్థవంతంగా చెప్పుటలో నాలుగు సంవత్స రాలు బ్రదర్స్ కోర్స్ చేసిన నిపుణులతో విద్యార్థులకు చక్కటి వాతావరణంలో విద్యను అందిస్తున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం చక్కటి భోజనం ఇచ్చిన అన్నదాతలు సెయింట్ ఆంటోనీ పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డిని మరియు ప్రిన్సిపల్ చిత్తా, ప్రభావతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది రంగారావు నజీర్ రాజేంద్ర ప్రసాద్ రావు పెద్ద ఉపదేశి ఇషాక్, మధు, అలాగే రోజు మంచినీటిని అందిస్తున్న సగిలి.దిలీప్, బ్రదర్స్, చైతన్య ఉపాధ్యాయులు ఆగిపోగు మధు, శ్యాంసుందర్, చిరంజీవి, లలిత కళాభిరామ పింఛ వైస్ ప్రెసిడెంట్ గురయ్య, కోర్స్ ఫెసిలిటేటర్స్ పీటర్, నవదీప్, ఇజ్రాయిల్, అవినాష్ పాల్గొన్నారు.

# నాలుగు గంటల పాటు విద్యుత్ అంతరాయం

పెండ్లిమర్రి.. మేజర్ న్యూస్.. మరమ్మత్తుల దృష్ట్యా రెండవ శనివారం మండలంలోని దర్బార్ పేట, తిప్పిరెడ్డిపల్లి, గంగనపల్లి, వడ్లవాండ్లపల్లి, వెంకట్రాంపల్లి, రాచవారిపల్లి, శివ శంకరాపురం, పేర్నపల్లి, గంగనపల్లి ఎస్సీ కాలనీ యందు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకువిద్యుత్ అంతరాయం కలుగుతున్నందుకు చింతిస్తూ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ శాఖ ఏ.ఈ. జయరామయ్య ఓ ప్రకటనలో తెలిపారు.



## మీడియా స్వేచ్ఛ కాపాడాలని ఆర్డీవోకు వినతిపత్రం

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ కు శుక్రవారం ఉదయం విలేకరులు అసోసియేషన్ ఏపీ యు డబ్ల్యూ జె ఆధ్వర్యంలో మీడియా స్వేచ్ఛను హరించేలా సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటి లో పోలీసుల సోదాలను నిరసిస్తూ లో ఆర్డీఓ చంద్రమోహన్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఏపీ యు డబ్ల్యూ జె బద్వేల్ అధ్యక్షులు వెంకటేష్ వార్తా విలేకరి రమణ సాక్షి సాక్షి టీవీ విలేకరి రాజా సుమన్ టీవీ విలేకరి రఘు సూర్య విలేకరి సుభాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పత్రికా రంగంపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు



వేంపల్లె,మేజర్ న్యూస్: సాక్షి ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి నివాసంపై విజయవాడ నగర సెంట్రల్ పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా ప్రవేశించి సెర్చ్ చేయడాన్ని వైఎస్ఆర్ జిల్లా వేంపల్లి మీడియా జర్నలిస్టులు ఖండించారు . ఇది పత్రికా స్వేచ్ఛకు పూర్తి స్థాయి విఘాతంగా భావిస్తున్నామని. అవినీతి, అక్రమాలను వెలికి తీయడంతోపాటు, ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే ప్రక్రియలో భాగస్వాములవుతున్న పత్రికా రంగంపై దాడిచేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటిదని తహసిల్దార్ హరినాథ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో మొత్తం మీడియాపై ఇవేదాడులు, ఇవే ఆంక్షలు, ఇలాంటి బెదిరింపులు కొనసాగే పరిస్థితిని ప్రభుత్వం తీసుకురావడం శోచనీయం. ప్రజాస్వామ్యంలో నాల్గోవ స్తంభం అయిన మీడియా పరిరక్షణకు పత్రికా స్వేచ్ఛకు రక్షణ కల్పించాలి. ఇలాంటి చర్యలు ప్రజా స్వామ్యానికి మంచిది కాదని మేం భావిస్తున్నాం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తల వస్తే వాటిని ఖండించడం, లేదా కోర్టు ద్వారా పరువు నష్టం దావాలు వేయటం వంటి చట్టపరమైన అవకాశాలున్నా గానీ ఎడిటర్ కుటుంబాన్ని భయ భ్రాంతులకు గురి చేసేలా ప్రవర్తించడం మంచిది కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ప్రభుత్వ పెద్దలకు సాక్షి యాజమాన్యంపై ఉన్న రాజకీయ వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు సాక్షి జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు భావించాల్సి వస్తున్నదని, ఇలాంటి ధోరణి భావ్యం కాదని, సాక్షి పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించడం, సంపాదకుని ఇంటి లో సోదాలు చేయడం పాత్రికేయులను భయ భ్రాంతులకు గురి చేయడానికేనని మేం భావిసున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నామ్మనారు. తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన వారిలో సీనియర్ రిపోర్టర్లు మధుసూదన్ రెడ్డి, బాలం మనోహర్, గఫార్, కేశవ ప్రతాప్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి,సుబ్బారెడ్డి, చిన్న దస్తగిరి రెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, దివాకర్ రెడ్డి, దొంతు సతీష్ సతీష్ తో పాటు మరికొంతమంది జర్నలిస్టులు ఉన్నారు జర్నలిస్టులు ఉన్నారు

## గంగులమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లి గాండ్ల వీధికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు వేమిరెడ్డీ కృష్ణా రెడ్డి మాతృమూర్తి వేమిరెడ్డి గంగులమ్మ వయోభారంతో శుక్రవారం స్వర్గస్థులయ్యారు. గంగులమ్మ భౌతిక కాయానికి రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్, ఉత్తన్న, అయిచర్ రమణ, వినయ్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. గంగులమ్మ పవిత్రాత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మే 20న దేశవ్యాప్త సమ్మె...!

### సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులు రెడ్డి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు మే 20 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారంస్థానిక విశ్రాంత ఉద్యోగుల సభా భవనం నందు ప్రాంతీయ సదస్సు కె.నాగేంద్రబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర పూర్వం బ్రిటిష్ వారితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చిందని,ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఏ ఒక్కరి దయా దాక్షిన్యాలతో వచ్చినవి కాదని,వేలాది మంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. రైతాంగ నల్ల చట్టలతో రైతులను,4 లేబర్ కోడ్ల తో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ పాల్గొంటున్నారని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలపరచడం ద్వారా మోడీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, యుటిఎఫ్ మండల నాయకులు దేవానందం, మస్తాన్, ఆవాజ్ పట్టణ అధ్యక్షులు అన్వర్ భాష, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి పి.సి కొండయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు శివకుమార్, హరి, శ్రీనివాసులు ,సత్యరాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మీడియం చిన్ని, పట్టణ అధ్యక్ష -కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఆదిల్, సిఐటియు నాయకులు నాగార్జున, రాయప్ప, చేతి వృత్తుదారుల సంఘం నాయకులు సుబ్బరాయుడు మహిళా సంఘం నాయకురాళ్లు మస్తాన్ బీ,కైరూన్, ఫాతిమా పాల్గొన్నారు.

## భారతమాత ముద్దుబిడ్డ మురళి నాయక్ కి అశ్రునివాళి

### వీర జవాన్ అశ్రునివాళి అర్పించిన పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ దేశ భద్రతలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీర మరణం పొందిన మురళి నాయక్ త్యాగాన్ని మరువలేనిదని, మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఆయన చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణ మంటూ పులివెందుల పట్టణ వైకాపా కన్వీ నర్ హాల్ గంగాధర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన జవాను మురళి నాయక్ యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. దేశం కోసం మురళి నాయక్ వీర మరణం పొందారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మురళి నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మురళి కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉండాలని పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి కోరుకుంటున్నారు

## కుక్కల బెడద నుండి కాపాడండి చెత్తను తొలగించండి

### పిసిసి సభ్యులు అన్వర్





పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో, కుక్కల బెడద విపరీతంగా ఉందని తరచూ దాని కారణంగా పిల్లలు మరియు పెద్దలు కుక్క కాటుకు గురవుతున్నారని దీనిపైన తగు చర్యలు తీసుకోవాలని పిసిసి సభ్యులు అన్వర్ గ్రామపంచాయతీ అధికారి రవి శంకర్ రెడ్డి కి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో తరచూ వీధి కుక్కలు పగలు రాత్రి తేడా లేకుండా స్వైర విహారం చేస్తూ, పిల్లలు మరియు పెద్దలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఎక్కువగా ఈ వేసవి కాలంలో చిన్నపిల్లలు సాయంత్రం పూట వీధులలో ఆరుబయట ఆడుకుంటున్నటు వంటి సందర్భాల్లో కుక్కకాటు గురవుతున్నారని, వీటిపైన తగు చర్యలు తీసుకొని వీటిని దూర ప్రాంతాలకు తరలించాలని ఆయన కోరారు. మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్రు స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగా పట్టణంలో చెత్త సేకరణ కూడా ప్రతి దినం పంచాయతీ పరిధిలోని అన్ని వీధులలో సేకరించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. . ఈ కార్యక్రమంలో పీరా,షరీఫ్, భాష తదితరులు పాల్గొన్నారు.

# రేపు దువ్వూరులో ఉచిత ఫర్టిలిటీ క్యాంప్

**- డాక్టర్ వీర ప్రసాద్ రెడ్డి. - డాక్టర్ కందుల సుమిత్ర**



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరులో ఈ నెల రేపు ఆదివారం ఉచిత ఫెర్టిలిటీ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ప్రొద్ద టూరు పట్టణంలోని వీర గాయిత్రి హాస్పిటల్ చెందిన డాక్టర్ వీర ప్రసాద్ రెడ్డి, కందుల సుమిత్ర తెలిపారు. శుక్రవారం డాక్టర్ వీర ప్రసాద్ రెడ్డి, డాక్టర్ కందుల సుమిత్ర మాట్లాడుతూ మండల కేంద్రమైన దువ్వూరులోని మండల ప్రాథమిక పాఠశాల (తెలుగు బడి) నందు రేపు ఆదివారం 11వ తేదీ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత ఫెర్టిలిటీ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంతానం లేని దంపతులకు గాయత్రి ఫెర్టిలిటీ సెంటర్ ,ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో పిల్లలు లేని దంపతుల కోసం క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు లేని వారికి పరీక్ష చేసి మీకు ప్రెగ్నెన్సి కోసం సలహాలు ఇస్తారు. క్యాంపు కు వచ్చిన వారికి ప్రొద్దటూరులోని మా హాస్పిటల్ ఫ్రీ కన్సల్టేషన్, ఫ్రీ స్కానింగ్, ఫ్రీ సెమెన్ అనాలసిస్ చేయబడును. ఉచిత క్యాం పుకు హాజరైనటువంటి వారికి ఐయుఐ కేవలం 5000 రూపాయల మాత్రమే అని మరియు ఐవిఎఫ్ నందు రూ. 20వేలు డిస్కౌంట్ ఇవ్వబడుతుందని డాక్టర్ సుమిత్ర, డాక్టర్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. దువ్వూరు మండలంలోని పిల్లలేని దంపతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# విద్యుత్ అంతరాయం

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ నగరంలో విద్యుత్ మెయింటెనెన్స్ లో భాగంగా రెండవ శనివారం పట్టణంలో ముదునూరు రోడ్డు కడప రోడ్డు వేంపల్లి రోడ్డు నాని మనం వినాయక నగర్ సుందరయ్య నగర్ ప్రొద్దుటూరు రోడ్డు మరియు ఎస్టేట్ ఏరియాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా అంతరాయం కలుగునని అసిస్టెంట్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ ప్రియదర్శన్ రెడ్డి తెలియజేశారు. ప్రజలు గమనించాలని కోరారు.

# అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

వేంపల్లె, మేజర్ న్యూస్: ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందించినట్లు డిఇ వెంకట నాగేంద్ర తెలిపారు. గురువారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు చెట్లు కొమ్మలు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో రెండు పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేయించారు. దీంతో యథావిధిగా విద్యార్థులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందించారు. విద్యుత్‌ను సకాలంలో అందించినందుకు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవి కుమార్ అభినందించారు. ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లో ఉన్న పియుసి 1 విద్యార్థులకు సెమిష్టర్-2 పరీక్షలు జరుగుతున్న నేపథ్యం లో ట్రిపుల్ ఐటీ అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటున్నారు.

# ముద్దనూరులో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్



ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముద్దనూరు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో 32మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారని, వీరికి గైనకాలజిస్ట్ డాక్టర్ తేజ ఆధ్వర్యంలో స్కానింగ్ పరీక్ష లు నిర్వహించడం జరిగిందని, ముగ్గురు ప్రమాద కర గర్భిణీ స్త్రీలను గుర్తించి, వారికి కాన్పు సమయంలో తీసుకో వలసిన జాగ్రత్తలు వివరించడం జరిగిందని, ప్రతి గర్భిణీ స్త్రీ గర్భస్థ సమయంలో పోషకాలు కల్గిన ఆహారం తీసుకోవాలని, ప్రభుత్వఆసుపత్రి లోనే కాన్పు చేయించు కోవాలని, ప్రభుత్వం వారు ఇచ్చే పరిహారం పొందాలని, డాక్టర్ శ్రీకాంత్ తెలియజేయడం జరిగిందని వివరించారు.గర్భిణీ స్త్రీలకు మానవ తా స్వచ్చంధ సంస్థ వారు భోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్, ఆరోగ్య పర్యవేక్షకులు శోభకుమారి, రామారావు, వైద్య సిబ్బంది ఇందిరమ్మ, వెంకటరవణమ్మ సునీత, ఓబులేష్ ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నట్లు ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

# నూతన భవన నిర్మాణానికి దాతలు సహకరించాలి : మొమ్మెల రాజు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల ప్రాంతం లో విశిష్ట సేవలు అందిస్తూ నియోజకవర్గం స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నూతన భవన నిర్మాణానికి సహకరించాలని సంస్థ అధ్యక్షులు మొమ్మెల.రాజు దాతలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు దాతలు అందజేసిన విరాళాలతో భవన నిర్మాణం పిల్లర్ ల వరకు నిర్మించడంతో పాటు విద్యుత్ సరఫరాకు ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ లైన్, నీటి కోసం బోరు బావి మరియు అందులో మోటార్ బిగించడం జరిగింది. తదుపరి నిర్మాణం కోసం దాతలు ముందుకు వచ్చి భవన నిర్మాణం లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులు, బంధువులు జరుపుకునే వివాహాలు, పుట్టినరోజు లాంటి శుభ కార్యాలు గాని వర్ధంతి జ్ఞాపకార్థాలు గాని, పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక లాంటి సమావేశాలు , సంఘాలు, అసోసియేషన్ లు, యూనియన్ లు ఏ కార్యక్రమాలు అయినా వాటి సందర్భంగా కూడా విరాళాలు అందజేసి భవన నిర్మాణం లో భాగస్వాములు అవ్వొచు అని అలాగే ఎవరైతే 20 వేల రూపాయలు లేదా ఆ పై విరాళాలు అందజేసే వారి పేర్లు శాశ్వత శిలాఫలకం పై లిఖించబడును అలాగే పన్ను రాయితీ వెసులుబాటు కూడా అందని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా దాతలు స్పందించి విశిష్ట మరియు విస్తృత సేవలు అందించేందుకు భవన నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు సహృదయం తో స్పందించాలని, వివరాలకు 9966509364 దాతలు సంప్రదించాలని ఆయన కోరారు.

# దువ్వూరు పిహెచ్‌సిలో ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్



దువ్వూరు ప్రాదమిక అరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ హేమలత ల ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.దువ్వూరు మండలం పరిధిలోని 15 సచివాలయల పరిధిలో ని గ్రామాల నుండి 47మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నరు,ఈ కార్యక్రమంలో 19 మంది హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయడమైనది మరియు అందరికి ఆరోగ్య పరీక్షలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, మరియు వారిని ఎత్తు, బరువు, హెచ్ బి గ్రూపింగ్, రక్త పరీక్ష లు, యూరిన్, ఆల్బుమిన్, షుగర్ పరీక్షలు చేసినట్లు ల్యాబ్ టెక్నీషియన్ బయన్న తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు సురేష్ బాబు, రోషిణి, హేమలత లు మాట్లాడుతూ రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పోషకాలు కలిగిన చిక్కిలు, ప్రోటీన్స్ విటమిన్స్ కలిగిన కోడిగుడ్లు, పాలు కనిజ లవణాలు, కాల్షియం కలిగిన రాగి పిండితో తయారుచేసిన రాగి జావ, మొదలైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. ఆకుకూరలు ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ఉండాలని తెలిపారు. ప్రమాదకర గర్భిణీ స్త్రీలు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు కాన్పులు చేయించుకోవాలని డాక్టర్లు గర్భిణీ స్త్రీలకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు కాన్పులు అయితే ప్రభుత్వం నుంచి పథకాలు పొందవచ్చునని తెలిపారు. గర్భవతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమములో పలుగొన్నవారు. స్టాఫ్ మరియు సూపర్వైజర్లు, స్టాఫ్, హాస్పటల్ స్టాఫ్ , ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్నా విరమించి వీధుల్లోకి చేరండి

### సిబ్బందికి జీతాలు మంజూరు చేయిస్తాం

### కూటమి నేతలు హామీ



వేంపల్లె, మేజర్ న్యూస్: పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి గత 5 నెలలుగా జీతాలు రాక పోవడంతో విధుల్లోకి వెళ్లకుండా రెండు రోజులైనా శుక్రవారం పంచాయతీ సిబ్బంది ధర్నా చేపట్టారు. దీంతో కూటమి నేతలైన టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లి జీతాలు విషయంపై పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డితో చర్చించి జీతాలు మంజూరు చేయాలని కోరడంతో జీతాలు మంజూరుకు ఇఓ రామసుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ధర్నా చేస్తున్న పంచాయతీ సిబ్బందితో కూడ టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు చర్చించి అందరికి జీతాలు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తామని ధర్నాను విరమించి విధులకు హాజరు కావాలని కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో టిడిపి నాయకులు ఇచ్చిన హామీ మేరకు విధుల్లోకి చేరుతామని సిబ్బంది హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుతం ఒక్కరికి రూ. 10 వేలు చోప్పున చెల్లింపులు చెల్లిస్తామని ఇఓ హామీ ఇచ్చినట్లు చెప్పారు. గ్రామపంచాయతీలో రూ 16 లక్షలు ఉన్నాయని వాటిని సిబ్బంది జీతాలు కోసం ఉపయోగిస్తామని ఇఓ చెప్పినట్లు వారు చెప్పారు. ముందు జీతాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఇఓను కోరడంతో ఆయన కూడ స్పదించినట్లు చెప్పారు. అలాగే ఈ నెలాఖరకు మార్కెట్ టెండర్ వేసి వచ్చిన ఆదాయంతో సిబ్బందికి మొత్తం జీతాలు చెల్లిస్తామని కార్మికులకు ఇఓ హామీ ఇచ్చారని తెలిపారు. కాంట్రాక్టర్లుకు బిల్లులు ఇవ్వాల్సిన అవసరం లేదని ముందు కార్మికుల జీతాలకు, తాగునీటి ఎద్దడి నివారణకు నిధులు ఖర్చు పెట్టాలని ఇఓను కోరినట్లు చెప్పారు. ఇఓ హామీ మేరకు సిబ్బందితో ధర్నాను విరమించి విధులకు హాజరు అయ్యేలాగా చేసినట్లు చెప్పారు. తమ హామీని ఒప్పుకొని ధర్నాను విరమించిన కార్మికులకు, ఇఓకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంపై ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ క్యాంపెయిన్...!

## సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ




బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్... బద్వేల్ మండలం, బయనపల్లి గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ ఆధ్వర్యంలో శనివారం ప్రకృతి వ్యవసాయము పై ఖరీఫ్ యాక్షన్ ప్లాన్-2025 క్యాంపెయిన్ ర్యాలీ నిర్వహించారు . రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బెస్ట్ ఫార్మర్స్ ( ఉత్తమ రైతులతో) తో వారి అనుభవాలను చెప్పడం జరిగింది. గ్రామంలో ప్రకృతి వ్యవసాయ నినాదాలతో స్లోగన్స్ చదువుతూ ర్యాలీ చేయడం జరిగింది. 6 మంది బెస్ట్ ఫార్మర్లకు శాలువా, పూలదండలతో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతులు, వి ఓ ఏ, స్వయం సహాయక సభ్యులు, పవన్ కుమార్ వి ఎ ఎ గౌరవ ప్రజా ప్రతినిధులు , బెస్ట్ ఫార్మర్లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించాలి అని తెలిపారు. తద్వారా భూమి సారవంతం అవుతుంది, ప్రజల ఆరోగ్యం బాగుంటుంది. పెట్టు బడి వ్యయం గణనీయంగా తగ్గి అధిక నికర ఆదా యం పెరుగుతుంది. నవధాన్య విత్తనాల కిట్స్ కూడా రైతులకు పంపిణీ చేయడం జరిగింది.. అన్నదాత సుఖీభవ పథక ప్రాధాన్యత, విధి విధానాలు వివరించడం జరిగింది. ప్రతి రైతు ఆధార్, పట్టా దార్ పాస్ బుక్ తో సంబంధిత రైతు సేవా కేంద్రం లో సంప్రదించాలి అని తెలిపారు. బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో 1814 మట్టి నమూనాలను సేకరించడం జరిగింది, విశ్లేషణ ఫలితాలు త్వరలో రైతులకు అందించి భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలి అని సూచించడం జరిగింది. అనంతరం అబ్బాసాహెబ్ పేట లోని ప్రకృతి వ్యవసాయ రైతు శ్రీ నారి బోయిన విజయ శేఖర్ సాగు చేసిన 4 ఎకరాల పీఎం డిఎస్ క్షేత్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి సదరు రైతును అభినందించడం జరిగింది. తదుపరి బద్వేల్ అర్బన్ రైతు సేవా కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసి అన్నదాత సుఖీభవ రికార్డ్స్ ను, అర్హతల ను పరిశీలించి సదరు రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు కుమారి బిందురానీ కి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రతి అర్హత కలిగిన రైతు ప్రభుత్వం అందించే ప్రయోజనాలు పొందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

# మున్సిపల్ కార్యాలయంలో నగర పంచాయతి సాధారణ సమావేశం



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు మున్సి పల్ కార్యాలయంలో శుక్రవారం నగర పంచా యతి సాదారణ సమావేశము నిర్వ హించారు. మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి,మున్సిపల్ చైర్పర్సన్ శివమ్మ అధ్యక్షత ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో పలు వార్డు ల్లోని సమస్యలు మరియు అధికారులు చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు తమ వార్డుల్లోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను కౌన్సిల్ ద్రుష్టికి తీసుకుని వచ్చారు. వార్డుల్లో ఉండే సమస్యలన్నీ త్వరలోనే క్లియర్ చేస్తామని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి కౌన్సిలర్లకు చెప్పారు.

# అతిథి గృహాలలోని సదుపాయాలపై తనిఖీ

## మహానాడుకు వచ్చే ప్రజాప్రతినిధులకు అతిథి గృహాలు ఏర్పాటు యర్రగుంట్ల, అర్టీపీపీలలో పరిశీలించి జాయింట్ కలెక్టర్ అథితి సింగ్



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 27, 28, 29 తేదీలలో కడపలో చేపట్టనున్న మహానాడు కార్యక్రమానికి సంబంధించి వసతి గృహాల ఏర్పాటుపై ఎర్రగుంట్ల మండలంలో ఉన్న అతిథి గృహాలను జాయిం ట్ కలెక్టర్ అతిథిసింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జువారి సిమెంట్ ఫ్యాక్టరీ, చిలంకూరు, ఎర్రగుంట్ల, అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ, ఆర్టీపీపీలలో ఉన్న అతిథి గృహాలను ఆమె పరిశీలించారు. ఈ మహానాడు కార్యక్రమానికి వస్తున్న రాష్ట్ర మంత్రులు, వీఐపీ లు, అధికారులకు నాణ్యమైన వసతి గృహాలను ఆమె పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లను అనుకూలంగా ఉండే విధంగా ఫ్యాక్టరీ యాజమాన్యానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఇంచార్జ్ ఆర్డిఓ చిన్నయ్య తో పాటు తహసిల్దార్ శోభన్ బాబు, ఆర్ఐ అర్జున్, ఫ్యాక్టరీ యాజమాన్యం పాల్గొన్నారు.

# వైవియు ప్రగతి మన అజెండా కావాలి

## వైవియు శాఖల అధిపతుల సమావేశంలో విద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ విశ్వవిద్యాలయం విద్యార్థులతో నిండుదనం నెలకొనాలి. విశ్వవిద్యాలయంలో లభించే కోర్సులు, జరిగే పరిశోధనలు, నాణ్యమైన విద్య బోధన సమాజానికి తెలిసేలా ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి తద్వారా విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఉద్బోధించారు. శుక్రవారం ఆయన తన ఛాంబర్ లోని సమావేశ మందిరంలో విశ్వవిద్యాలయం లోని అన్ని శాఖల హెచ్వోడీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ పీజీ సెట్‌నకు దరఖాస్తు చేసుకున్న, చేసుకోబోతున్న విద్యార్థుల వివరాలు తెలుసుకొని వారికి విశ్వవిద్యాలయంలో లభించే నాణ్యమైన బోధన, సహ పాఠ్యేతర కార్యక్రమాల గురించి తెలియజేసి చేరేలా చూడాలన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న అన్ని పరీక్షల పర్యవేక్షణలో బాధ్యతాయుతంగానూ, కఠినంగాను వ్యవహరించాలన్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి చేయాలన్నారు. విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలు పెంచేవి పరీక్షల నిర్వహణ అని స్పష్టం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల పదోన్నతులను త్వరలో చేపడతామని వెల్లడించారు. అలానే అకాడమిక్ కన్సల్టెంట్లకు ప్రయోజనకరమైన 110 జీవోను అమలు చేస్తామని తెలిపారు. నిబంధనల మేరకే అమలు విధానం ఉంటుందన్నారు. వీరికి వేసవి సెలవుల్లో వేతనానికి సంబంధించి ప్రయోజనకరమైన నిర్ణయం తీసుకున్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన పరమైన విధులలో మార్పులు చేర్పులు చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేందుకు క్లాస్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తామని వివరించారు.

# ప్రమాదకరస్థాయిలో ఉన్న కలువ పైకప్పును మరమ్మతు చేయాలి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: పట్టణంలోని తాడిపత్రి రోడ్డు నందు ఆంధ్ర ప్రదేశ్ బ్యాంకు వెళ్ళే సందులో కాలువ పైకప్పు దెబ్బతినడంతో కడ్డీలు బయటకు వచ్చి ప్రమాదకర స్థాయిలో ఉన్నాయి. నిత్యం రద్దీ ప్రదేశంలో ఇలా ఉంటే ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువ. అందులో పక్కనే బస్టాప్,బ్యాంకుకు వెళ్ళే ప్రజలు వస్తూ పోతుంటారు. కాలువ పై కప్పు దెబ్బతిని ప్రమాద కర స్థాయిలో ఉండబట్టి వారం రోజులు అవుతున్న అధికారులు ఎవ్వరు పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా ఆ వైపు ఎరువుల దుకాణాలు ఎక్కువగా ఉండటంతో భారీ వాహనాలు లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తూ ఉండటంతో కాలువ పైకప్పు నిత్యం దెబ్బతింటున్నదని ప్రజలు,ప్రయాణికులు వాపోతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు. కావున త్వరగా కాలువ పై కప్పు పూడ్చి మరమ్మతులు చేసి ప్రజలకు,ప్రయాణికులకు ప్రమాదం జరుగక మునుపే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సర్పంచ్ చొరవతో విధుల్లోకి చేరిన కార్మికులు

## సిబ్బందికి జీతాలు మంజూరు చేయిస్తా



వేంపల్లె, మేజర్ న్యూస్: పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి గత 5 నెలలుగా జీతాలు రాక పోవడంతో విధుల్లోకి వెళ్లకుండా రెండు రోజులైనా శుక్రవారం పంచాయతీ సిబ్బంది ధర్నా చేపట్టారు. దీంతో సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లి జీతాలు విషయంపై పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డితో చర్చించి జీతాలు మంజూరు చేయాలని కోరడంతో జీతాలు మంజూరుకు ఇఓ రామసుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ధర్నా చేస్తున్న పంచాయతీ సిబ్బందితో కూడ సర్పంచ్ శ్రీనివాసులు చర్చించి అందరికి జీతాలు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తామని ధర్నాను విరమించి విధులకు హజరు కావాలని కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఇచ్చిన హామీ మేరకు విధుల్లోకి చేరి పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుతం ఒక్కరికి రూ. 10 వేలు చోప్పున చెల్లింపులు చెల్లిస్తామని ఇఓ హామీ ఇచ్చినట్లు చెప్పారు. గ్రామపంచాయతీలో రూ 16 లక్షలు ఉన్నాయని వాటిని సిబ్బంది జీతాలు కోసం ఉపయోగిస్తామని ఇఓ చెప్పినట్లు వారు చెప్పారు. ముందు జీతాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఇఓను కోరడంతో ఆయన కూడ స్పదించినట్లు చెప్పారు. అలాగే ఈనెలాఖరకు మార్కెట్ టెండర్ వేసి వచ్చిన ఆదాయంతో సిబ్బందికి మొత్తం జీతాలు చెల్లిస్తామని కార్మికులకు ఇఓ హామీ ఇచ్చారని తెలిపారు. కాంట్రాక్టర్లుకు బిల్లులు ఇవ్వాల్సిన అవసరం లేదని ముందు కార్మికుల జీతాలకు, తాగునీటి ఎద్దడి నివారణకు నిధులు ఖర్చు పెట్టాలని ఇఓను కోరినట్లు చెప్పారు. ఇఓ హామీ మేరకు సిబ్బందితో ధర్నాను విరమించి విధులకు హజరు అయ్యేలాగా చేసినట్లు చెప్పారు. తమ హామీని ఒప్పుకొని ధర్నాను విరమించిన కార్మికులకు, ఇఓకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వేముల లో శనివారం నందు కొత్తపల్లి వేముల సబ్ స్టేషన్ పరిధిలో మెయింటినెన్స్ కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండు సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ పూర్తిగా నిలిపివేయబడును అని కావున విద్యుత్ వినియోగదారులు రైతులు ప్రజలు అధికారులు సహకరించాలని వేముల విద్యుత్ శాఖ ఏ.ఈ. శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మదర్ తెరిసా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కొత్తూరు నరసరామయ్య, గంగాదేవిల కుమారుడు సాహిత్ కుమార్ ఎనిమిదవ పుట్టినరోజు సందర్భంగా అమ్మ హెల్పింగ్ హాండ్స్ మరియు వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలోని మదర్ తెరిసా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ ముఖ్యమైన దినాలను సేవా మార్గంలో జరుపుకోవడం వల్ల మనం ఎంతో ఉన్నత స్థాయికి వెళ్తామని యువతీ యువకులు తమ పుట్టినరోజును మరియు ఇతర ముఖ్య దినాలను సేవా మార్గంలో జరుపుకోవాలని అన్నారు. ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాలను సమాజానికి అందిస్తున్న అమ్మ హెల్పింగ్ హాండ్స్ కువైట్ వ్యవస్థాపకుడు పెరుగు భాస్కర్ మరియు సంస్థ సభ్యులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అరవింద్, అశోక్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోలాటం మాస్టర్‌కు ఘన సన్మానం



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ళకు చెందిన చెక్కభజన కోలాటం మాస్టర్ చిత్తారి ఎల్లయ్యకు ఎస్.వి యూనివర్సిటీ తిరు పతిలో ఘన సన్మానం చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు ప్రజా కళావేదిక మన పల్లె జానపదం అరవ జయపాల్ చేతుల మీదు గా ఎల్లయ్యకు ఘన సన్మానం చేయడం జరిగింది.

## వేముల ఐటిఐ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలంలోని స్థానిక వేముల లో ఉన్నటువంటి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ) వేములలోని వివిధ కోర్సులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానచార్యులు సి సుగుణవతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రధాన చార్యులు సి. సుగుణవతి మాట్లాడుతూ వేముల ఐటిఐ లో ఉన్నటువంటి ట్రెడులు వివ రాలు.. 1. కోపా(కంప్యూటర్ ) ఒక సంవత్సరం కోర్సు ,2. డ్రాఫ్ట్ మెన్ సివిల్3. ఎలక్ట్రానిక్స్ మెకానిక్ 4.ఫిట్టర్ వంటి ట్రెడులు రెండు సంవత్సరాల కోర్సు లు అందుబాటులో ఉన్నాయి అని వారు అన్నారు. ఈ ట్రెడులలో చేరగొరు విద్యా ర్థులు www.itiap.gov.in అనే వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులు చేసుకోవడానికి చివరి తేది 24-05-2025 సాయంత్రం 5 గంటల వరకు అని అన్నారు. ఈ ట్రెడులలో చెరగోరు విద్యార్థులు 10 వ తరగతి ఉత్తీనులై ఉండవలెనని అన్నారు.మిగతా వివరాలకు 7780101956 నంబర్ కి సంప్రదించాలని ప్రధాన చార్యులు తెలిపారు.

## చిన్నారులు పాఠశాలకు సంసిద్ధత

### పరిశీలించిన ఐసిడిఎస్ సిడిపిఓ



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** అంగన్ వాడి కేంద్రంలో ఐదేళ్లు పూర్తయిన చిన్నారులను పాఠశాలకు పంపేందుకు కూలూరు సెంటర్-2, నందు శుక్రవారం సంసిద్ధత ఉత్సవ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొద్దుటూరు రూరల్ ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ కుమారి ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ స్వరూప రాణి పాల్గొన్నారు అంగన్ వాడి కేంద్రంలో ఉన్న చిన్నారులతో ప్రాథమిక విద్య వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక విద్యలో చిన్నారులకు మంచి తర్ఫీదు ఇచ్చిన అంగన్ వాడి కేంద్రం కార్యకర్త శ్రీకళను ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారులు అభినందించారు మూడేళ్ల పూర్తయిన చిన్నారులను అంగన్ వాడి కేంద్రానికి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రషిదా బేగం నాగరత్నమ్మ గ్రామ పంచాయతికార్యదర్శి వెంకటయ్య సచివాలయ ఇంజనీరు ప్రకాష్ మహిళా పోలీస్ శ్రీలక్ష్మి ఆయా గ్రామాల అంగన్ వాడి కార్యకర్తలు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హంస వాహన సేవలో అగస్త్యేశ్వర స్వామి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో నవాహ్నిక దీక్షతో అనగా తొమ్మిది రోజుల దీక్షతో జరుగుతున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు స్వామి, అమ్మవార్లకు హంస వాహన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు, గవ్యాంతర పూజలు, మండప పూజలు, దీక్షా హోమాలు, గ్రామ బలిహరణ, సాయంత్రం మండప పూజలు, దీక్షాహోమం, గ్రామ బలిహరణ, ఉత్సవ మూర్తులు పురవీధులలో హంస వాహనంపై గ్రామోత్సవం, శ్రీ రామాంజనేయ యుద్ధం నాటకం ప్రదర్శించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి వారిని అమ్మవారి దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

## విస్తృత తనిఖీలు చేపట్టిన సీఐ నరేష్ బాబు



ఎర్రగుంట్ల క్రైమ్, మేజర్‌న్యూస్ : భారత్, పార్ట్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం నెలకొనడంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సీఐ నరేష్ బాబు తన సిబ్బందితో విస్తృత తనిఖీలు చేశారు. శుక్రవారం ఆర్టీసీ బస్టాండు, నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలను, రైల్వే స్టేషన్ లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజా భద్రతా దృష్టిలో పెట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, బస్టాప్ లు, రైల్వే స్టేషన్ ప్రధాన కూడలిలో వాహనాల తనిఖీలు చేపట్టామన్నారు. ఎవరైనా అనుమానితులు సంచరిస్తున్న కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అసాంఘిక శక్తులు దుశ్చర్యలకు పాల్పడకుండా అనుమానిత వ్యక్తులను, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఆర్పిఎఫ్, జి ఆర్ పి సిబ్బందితో కలిసి క్షుణ్ణంగా తనిఖీలు చెప్పటమనారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మురళి నాయక్ వీరమరణం పొందడం బాధాకరం : ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఆపరేషన్ సింధూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం చాలా బాధాకరమని పోరుమామిళ్లలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లి తాండ గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం అని ఆయన అన్నారు.

## పెండ్లి కుమార్తె కు వారు తాళిబొట్టు అందించిన అఖిల భారత రెడ్డి సంఘం నాయకులు అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘం జిల్లా నాయకులు అమరనాథ్ రెడ్డి ఉచితంగా తాళిబొట్టు వితరణ అందజేశారు. శుక్రవారం దువ్వూరు మండల పరిధిలోని నేలటూరు గ్రామంలో క్రైస్తవ చర్చి లో జరుగుతున్న పరిశుద్ధ వివాహ సందర్భంగా నొస్సాం తిరుపాల్ కుమారుడు వివాహంలో పెండ్లి కుమార్తె కు నేలటూరు గ్రామానికి చెందిన బంగారు షాపు ఓనర్, అఖిల భారత రెడ్డి సంఘం జిల్లా నాయకులు పొలిమేర అమర్నాథ్ రెడ్డి తన తల్లి పొలిమేర లక్ష్మీదేవమ్మ చేతుల మీదుగా ఉచితంగా బంగారు తాళి బొట్టు అందజేసింది. ఇందుకు నొస్స%శీ% తిరుపాల్ కుటుంబ సభ్యులు అమర్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి గురువారం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ని ఆమె నివాసంలో శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు అనంతరం ఆయన డిసిసిబి చైర్మన్ నియామకానికి సహకరించినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మంచూరి సూర్యనారాయణ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకుడు అరవ శ్రీనువాసుల రెడ్డి, కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ పరిస్థితులను చర్చించుకున్న మాజీ ఎమ్మెల్యేలు



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డిని శుక్రవారం ఎర్రగుంట్ల మండలం నిడుజివ్వి గ్రామంలో ఆయన గృహము నందు మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై వారిద్దరూ చర్చించుకున్నారు. కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని వారిపై కేసులు నమోదు చేస్తూ కక్ష్య సాదింపు సాధిస్తున్నారని వారు ఈ సందర్భంగా చర్చించుకున్నారు.

# అంగరంగ వైభవంగా కనుమ పోలేరమ్మ జాతర

### జాతరలో పాల్గొన్న బ్రహ్మంగారి వంశీకులు - కనుమ పోలేరమ్మ కు ప్రత్యేక అభిషేకాలు
### 15 సంవత్సరాల తరువాత మళ్ళీ మొదలు - పిట్ పర్సన్ శంకర్ బాలాజి





**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం లో వెలసిన గ్రామ దేవత కనుమ పోలేరమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిపి నట్లు దేవస్థాన పిట్ పర్సన్ శంకర్ బాలాజి తెలిపారు. ఈ సందర్భముగా పిట్ పర్సన్ శంకర్ బాలాజి మాట్లాడుతూ జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనా గురుపూజ మహోత్సవాలలో బాగంగా బ్రహ్మంగారి రథోత్సవం మరుసటి రోజు గ్రామ దేవత కనుమ పోలేరమ్మ జాతర చేసేవారని ఆయన అన్నారు. పూర్వపు మఠాధిపతులు శ్రీ వీర భోగ వసంత వేంకటేశ్వర స్వాముల వారు ఉన్నప్పుడు గ్రామస్తులు సహకారంతో , గ్రామస్తులు కలిపి జాతర జరిపేవారని తరవాత కాలంలో జాతర జరపలేదని, ఈ సంవత్సరం నుండి మళ్ళీ ప్రారంభించాలనే ఉద్దేశముతో మొదలు పెట్టామని ఆయన అన్నారు

**జాతరలో పాల్గొన్న బ్రహ్మంగారి వంశస్తులు**

గ్రామ దేవత శ్రీ కనుమ పోలేరమ్మ తల్లి జాతరలో బ్రహ్మంగారి వంశీకులు శ్రీ వీర భోగ వసంత వేంకటేశ్వర స్వాముల వారి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి, శ్రీ వీరంబట్లయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి వారి దంపతులతో కలిసి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, వచ్చిన భక్తులకు ప్రసాదం పంచిపెట్టారు.

**కనుమ పోలేరమ్మ తల్లి రథోత్సవం**

శ్రీ కనుమ పోలేరమ్మ తల్లి జాతరలో భాగంగా అమ్మ వారి గుడి చుట్టూ పోలేరమ్మ రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవం డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, మఠం పిట్ పర్సన్ శంకర్ బాలాజి,పరిపూర్ణాచారి, వేణు గోపాల్ ఆచారి, బ్రహ్మంగారి మఠం మండల టిడిపి నాయకులు యస్ ఆర్ శ్రీనివాసులు రెడ్డి, బోలా శ్రీనివాసులు, తిప్పన మాధవ నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు

# బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తు కోసమే కిశోరి వికాసం

### బాల్య వివాహాల వలన ఎన్నో అనర్ధాలు
### దువ్వూరు 2 మహిళా సంరక్షణ కార్యదర్శి జె.శ్వేత



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని దువ్వూరు2 సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ లో భాగంగా మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత, ఏఎన్ఎం సుజిలలిత ఆధ్వర్యంలో పునరుత్పత్తి ఆరోగ్యం- బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి కిషోరి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలకి 18 సంవత్సరాల నిండే వరకు వివాహం చేయడం నేరమన్నారు.18 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల అమ్మాయిలకు కలిగే నష్టాలు గురించి ప్రసవ సమయంలో ఎదుర్కొనే సమస్యల గురించి కూలంకుషంగా వివరించారు.ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే 1098 నెంబర్కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బాల్యవివాహ నిరోధక చట్టం, చైల్డ్ హెల్ప్‌లైన్ గురించి అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి కార్యకర్తలు సుభద్రమ్మ,చంద్రలీలమ్మ,ప్రసన్న కుమారి, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

# పత్రికా రంగంపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** పత్రికా రంగంపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు గెంటెం సురేష్ బాబు తెలిపారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా విజయవాడ నగర సెంట్రల్ పోలీసులు ఇంట్లోకి అక్రముగా ప్రవేశించి సెర్చ్ చేయడానికి నిరసిస్తూ శుక్రవారం మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు డిప్యూటీ తాసిల్దార్ రోషణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిది అన్నారు. అవినీతి అక్రమాలను వెలికితీయడంతో పాటు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో భాగస్వాములమవుతున్న పత్రిక రంగంపై పోలీసులు దాడి చేయడం సరికాదన్నారు. భవిష్యత్తులో మొత్తం మీడియాపై ఇవే దాడులు,ఇవే ఆంక్షలు ఇవే, బెదిరింపులు కొనసాగే పరిస్థితిని ప్రభుత్వం తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నాల్గోవ స్తంభం అయిన మీడియా పరిరక్షణకు పత్రికా స్వేచ్ఛకు రక్షణ కల్పించాలన్నారు. జర్నలిస్టులపై పోలీసులు అవలంబిస్తున్న ఇలాంటి చర్యలు మంచివి కావన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు వస్తే వాటిని ఖండించడం కానీ లేదా కోర్టు ద్వారా పరువు నష్టం దావాలు వేయడం వంటి చట్టపరమైన అవకాశాలు ఉన్నా అవేమి పాటించకుండా సాక్షి ఎడిటర్ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేయడం మంచిది కాదన్నారు. ప్రభుత్వ పెద్దలకు సాక్షి యాజమాన్యంపై ఉన్న రాజకీయ



వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు సాక్షి జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. సాక్షి పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించడం సంపాదికుని ఇంట్లో సోదాలు నిర్వహించడం ప్రాత్రికేయులను భయభ్రాంతులకు గురి చేయడాని కె నని మేము భావిస్తున్నాం అని మేము భావిస్తున్నామన్నారు . ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మహమ్మద్ రఫీ, కరుమూరి చంద్ర, శివరామకృష్ణ,రవి కుమార్, విజయ్ బాబు, చెన్నకేశవులు, మస్తాన్ యాదవ్ తో పాటు మరి కొంతమంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

# చేపల వేటకని వెళ్లి ప్రమాదవశాత్తు మృతి



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని కామస ముద్రం చెరువులో చేపల వేట కోసం వెళ్లిన బెల్దారి కూలీ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. ఈ దుర్ఘటన శుక్రవారం ఉదయం జరిగింది.వివరలోకి వెళితే కదిరి మండలం చింతకుంటపల్లి గ్రామానికి చెందిన ఎల్లనూరు హాజరతయ్య (63) గత కొన్ని రోజులుగా కామసముద్రం గ్రామంలో బేల్దారి పనులు చేస్తున్నారు. మేస్త్రీ ఇటీవల కూలీ డబ్బులు చెల్లించి, “రెండు మూడు రోజులు పని లేదు, ఊరికి వెళ్లండి అని సూచించినట్టు సమాచారం. దీంతో హాజరతయ్య శుక్రవారం ఉదయం చేపలు పట్టేందుకు చెరువుకు వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయి మునిగి మరణించాడు. బాడీని పోస్టుమార్టం పులివెందుల ఏరియా హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.పోస్టుమార్టం అనంతరం బాడీని వారి సొంత గ్రామానికి పంపించామన్నారు.

# డబ్బులు వసూలు చేయడం దుర్మార్గం

### మున్సిపాలిటీలలో పనిచేస్తున్న అడిషనల్ కార్మికుల దగ్గర రూ. 500 పైగా డబ్బులు వసూలు చేయడం దుర్మార్గం

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మనోహర్ జిల్లావ్యాప్తంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న అడిషనల్ వర్క ర్స్ దగ్గర,కొంతమంది కాంట్రాక్టర్లు ప్రతి నెల 500 వసూలు చేయడం దుర్మార్గమని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం విజయభాస్కర్ జిల్లా కోశాధికారి ఎస్ గోపీలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జమ్మలమడుగు ,ప్రొద్దుటూరు, మైదుకూరు ,ఎర్రగుంట్ల, బద్వేలు, పులివెందల, కడపలలో అడిషనల్ వర్కర్స్ ను కోవిడడ్ కాలంలో తీసుకోవడం జరిగిందన్నారు. అయితే వారికి 12000/ మాత్రమే ఇస్తారని తెలిపారు.విరికి పీఎఫ్, ఈఎస్ఐ కట్టడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా అడిషనల్ వర్కర్స్ నుంచి కొంతమంది కాంట్రాక్టర్లు, ఆబ్ సెంట్ పేరుతో, కమిషన్ పేరుతో డబ్బులు వస్తాయని అందరికీ తెలుసని గుర్తు చేశారు .కానీ అదనంగా ప్రతినెల ఒక వర్కర్ నుంచి 500 పైబడి వసూలు చేయడం సరైనది కాదని చెప్పారు .కడప లాంటి ప్రాంతంలో మరీ ఎక్కువగా వసూలు చేస్తున్నారన్నారు. ఇందుకు నిదర్శనం వర్కర్స్ బ్యాంక్ స్టేట్మెంట్ చూస్తే అర్థమవుతుందన్నారు. అలాంటి వాటికి అవకాశం లేకుండా వర్కర్స్ ద్వారా కట్ చేసే డబ్బులు వెనక్కి ఇప్పిచ్చి, వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని వర్కర్లకు న్యాయం చేయాలని తెలిపారు .లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎవరైతే వర్కర్ల ద్వారా వసూలు చేసే కాంట్రాక్టర్లపై విచారణ చేసి వారిని బ్లాక్ లిస్టులో పెట్టి, మున్సిపాలిటీలే నిర్వహించాలని డిమాండ్ చేశారు.



# .పోరుమామిళ్లలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టిన సిఐ, ఎస్ఐ.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని లాడ్జిలు మరియు ఆర్టీసీ బస్టాండ్‌లలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు ఎస్సై కొండారెడ్డి లు శుక్రవారం ముమ్మారంగా తనిఖీ చేశారు. బార్డర్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పట్టణంలోని లాడ్జిలలో, బస్టాండ్ లలో అనుమానస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆరా తీశారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యక్తులు కనిపిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.